٤٧٨٢ - [ ٣٣ ] ( ضعيف ) (١٣٤٩/٣)

وَعَنْ أَبِيْ وَهْبِ الْجُشَمِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَسَمَّوْا أَسْمَاءَ الْأَنْبِيَاءِ وَأَحَبُّ الْأَسْمَاءِ إِلى اللهِ عَبْدُ اللهِ وَعَبْدُ الرَّحْمَنِ وَأَصْدَقُهَا حَارِثٌ وَهَمَّامٌ أَقْبَحُهَا حَرْبٌ وَمُرَّةُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4782. (33) [3/1349-బలహీనం]

అబూ వహబ్ జుషమియ్యి (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ప్రవక్తల పేర్లు పెట్టుకోండి. అల్లాహ్ వద్ద పేర్లన్నిటిలో 'అబ్దుల్లాహ్, 'అబ్దుర్రహ్మాన్ ఉత్తమమైనవి. అదే విధంగా అన్నిటికంటే సత్యమైన పేరు 'హారిస్'. దీని అర్థం సంపాదించేవాడు. ఇంకా హమ్మామ్ అంటే నిశ్చయించుకునే వాడు. అదేవిధంగా అన్నిటికంటే చెడ్డపేరు 'హర్బ్ అంటే యుద్ధం, ఇంకా ముర్రహ్ అంటే చేదు, అని అర్థం. (అబూ' దావూద్)

=====

## ٩ - بَابُ الْبَيَانِ وَالشِّعْرِ

## 9. వాక్చాతుర్యం, కవిత్వం

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٧٨٣ - [ ١ ] ( صحيح ) (١٣٥٠/٣)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَدِمَ رَجُلَانِ مِنَ الْمَشْرِقِ فَخَطَبَا فَعَجِبَ النَّاسُ لِبَيَانِهِمَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنَ الْبَيَانِ لَسِحْرًا". رَوَاهُ الْبُخَارِيُّ.

4783. (1) [3/1350-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు తూర్పు నుండి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తమ మాటల ద్వారా ప్రభావితం చేసారు. ప్రజలందరూ వారి మాటలు విని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అప్పుడు ప్రవక్త (స) 'కొందరి ప్రసంగాలు, మాటలు చేతబడిలా ప్రభావ పూరితంగా ఉంటాయి' అని ప్రవచించారు.[22] (బు'ఖారీ)

٤٧٨٤ - [ ٢ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنَ الشِّعْرِ حِكْمَةً". رَوَاهُ الْبُخَارِيُّ.

4784. (2) [3/1350-దృఢం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: ''కొన్ని కవిత్వాలు వివేకపూరితంగా ఉంటాయి.''[23] (బు'ఖారీ)

٤٧٨٥ - [ ٣ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "هَلَكَ الْمُتَنَطِّعُوْنَ". قَالَهَا ثَلَاثًا. رَوَاهُ مُسْلِمٌ.

4785. (3) [3/1350-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మాటల ద్వారా, పదాల ద్వారా ప్రభావానికి గురి చేసేవారు నాశనం అయ్యారు.'' ఇలా మూడుసార్లు పలికారు. (ముస్లిమ్)

٤٧٨٦ - [ ٤ ] ( متفق عليه ) (١٣٥٠/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَصْدَقُ كَلِمَةٍ قَالَهَا الشَّاعِرُ كَلِمَةُ لَبِيْدٍ: أَلَا كُلُّ شَيْءٍ مَا خَلَا اللهَ بَاطِلٌ".

4786. (4) [3/1350-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''కవుల్లో ఎవరైనా మంచిమాట అని ఉంటే అది లబీద్ చెప్పిన మాటే అన్నికంటే సత్యమైనదని చెప్ప వచ్చును. అంటే అల్లాహ్ (త) తప్ప ఇతరులందరూ నాశం అయ్యేవారే.''[24] (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٨٧ - [ ٥ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنْ عَمْرِوبْنِ الشَّرِيْدِ عَنْ أَبِيْهِ قَالَ: رَدِفْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَوْمًا فَقَالَ: "هَلْ مَعَكَ مِنْ شِعْرِ أُمَيَّةَ بْنِ أَبِي الصَّلْتِ شَيْءٌ؟" قُلْتُ: نَعَمْ. قَالَ: "هِيْهِ" فَأَنْشَدْتُهُ بَيْتًا. فَقَالَ: "هِيْهِ" ثُمَّ أَنْشَدْتُهُ بَيْتًا فَقَالَ: "هِيْهِ" ثُمَّ أَنْشَدْتُهُ مِائَةَ بَيْتٍ. رَوَاهُ مُسْلِمٌ.

4787. (5) [3/1350-దృఢం]

'అమ్ర్ బిన్ షురైద్ తన తండ్రి ద్వారా కథనం: ఒక రోజు నేను వాహనంపై ప్రవక్త (స) వెనుక

---

22) వివరణ-4783: అంటే ప్రభావపూరితమయిన మాటలు. అదేవిధంగా కొందరి ప్రసంగాలు కూడా అవి న్యాయాన్ని- అన్యాయంగా, సత్యాన్ని- అసత్యంగా నిరూపిస్తాయి. అంటే కొంతమంది మాటలు, ప్రసంగాలు చాలా ప్రభావపూరితంగా ఉంటాయి.

23) వివరణ-4784: కొన్ని కవిత్వాల్లో ఎంతో వివేకపూరితమైన విషయాలు ఉంటాయి. దానివల్ల ప్రజలకు లాభం కలుగు తుంది. కొన్ని కవిత్వాలు వృథాగా ఉంటాయి.

24) వివరణ-4786: ఇతడు ప్రఖ్యాత కవుల్లో ఒకడు. ఇతడు అజ్ఞాన కాలం, ఇస్లామ్ రెంటినీ పొందాడు. ఇతడు 157 సంవత్సరాలు జీవించాడు. ఇతని ఒక కవిత్వాల సంపుటం ఉండేవి, దాన్ని ''సబ్'అహ్ ము'అల్లఖహ్'' అంటారు.

కూర్చున్నాను. ప్రవక్త (స) నాతో, 'ఉమయ్య బిన్ 'సల్త్ కవిత్వాలు ఏవైనా గుర్తు న్నాయా?' అని అన్నారు. దానికి నేను 'అవును' అని అన్నాను. ప్రవక్త (స), 'అయితే వినిపించు,' అని అన్నారు. నేను ఒక పద్యం వినిపించాను, 'ఇంకా వినిపించు,' అన్నారు. నేను వినిపించాను. ప్రవక్త (స), 'ఇంకా వినిపించు,' అని అన్నారు. ప్రవక్త (స), అలా అంటూ ఉన్నారు, నేను వినిపిస్తూ పోయాను. చివరికి నేను 100 పద్యాలు వినిపించాను.[25] (ముస్లిమ్)

٤٧٨٨ - [ ٦ ] ( متفق عليه ) (١٣٥١/٣)

وَعَنْ جُنْدُبٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ فِيْ بَعْضِ الْمَشَاهِدِ وَقَدْ دَمِيَتْ أَصْبَعُهُ فَقَالَ: هَلْ أَنْتِ إِلَّا أَصْبَعٌ دَمِيْتِ وَفِيْ سَبِيْلِ اللهِ مَا لَقِيْتِ.

4788. (6) [3/1351-ఏకీభవితం]

జున్‌దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) ఒక యుద్ధంలో పాల్గొన్నారు. ప్రవక్త (స) చేతివ్రేలు గాయపడింది. రక్తం కార సాగింది. అప్పుడు ప్రవక్త (స) తన్ను తాను ఓదార్చుతూ ఇలా కవిత్వం చెప్పారు. ''ఓ వ్రేలు నీవు నా శరీరంలోని ఒక భాగా నివి , నీపై ఆపద వచ్చింది, రక్తసిక్తం అయ్యావు. నీవు దైవ మార్గంలో పాల్గొన్నావు, సహనం వహించు, దైవం వద్ద పుణ్యం లభిస్తుంది.'' (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٨٩ - [ ٧ ] ( متفق عليه ) (١٣٥١/٣)

وَعَنِ الْبَرَاءِ قَالَ: قَالَ النَّبِيُّ صلى الله عليه وسلم يَوْمَ قُرَيْظَةَ لِحَسَّانَ بْنِ ثَابِتٍ: "أُهْجُ الْمُشْرِكِيْنَ فَإِنَّ جِبْرِيْلَ مَعَكَ". وَكَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ لِحَسَّانَ : "أَجِبْ عَنِّيْ اللّهُمَّ أَيِّدَهُ بِرُوْحِ الْقُدُسِ".

4789. (7) [3/1351-ఏకీభవితం]

బరా' (ర) కథనం: ప్రవక్త (స) ఖురై''జహ్ దినమున, 'హస్సాన్ బిన్ సా'బిత్‌ను కవిత్వంలో అవిశ్వాసులను చీవాట్లు పెట్టు, జిబ్రీల్ (అ) నీకు సహాయం చేస్తారు,' అని అన్నారు. ఇంకా ప్రవక్త (స) 'హస్సాన్‌తో, నా తరఫున అవిశ్వాసులకు సమాధానం ఇవ్వమని చెప్పేవారు. ఆ తరువాత ప్రవక్త (స) 'హస్సాన్ కొరకు ''ఓ అల్లాహ్! జిబ్రీల్ ద్వారా 'హస్సాన్‌కు సహాయం చేయి'' అని ప్రార్థించేవారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٩٠ - [ ٨ ] ( صحيح ) (١٣٥١/٣)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "أُهْجُوْا قُرَيْشًا فَإِنَّهُ أَشَدُّ عَلَيْهِمْ مِنْ رَشْقِ النَّبْلِ". رَوَاهُ مُسْلِمٌ.

4790. (8) [3/1351-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) యుద్ధంలో తమ కవులతో మీరు ఖురైషులను విమర్శించండి. అవి ఖురైషులకు గాయాలకంటే వ్యధాభరితంగా ఉంటాయి. (ముస్లిమ్)

٤٧٩١ - [ ٩ ] ( صحيح ) (١٣٥١/٣)

وَعَنْهَا قَالَتْ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ لِحَسَّانَ: "إِنَّ رُوْحَ الْقُدُسِ لَا يَزَالُ يُؤَيِّدُكَ مَا نَافَحْتَ عَنِ اللهِ وَرَسُوْلِهِ". سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "هَجَاهُمْ حَسَّانُ فَشَفَى وَاشْتَفَى". رَوَاهُ مُسْلِمٌ .

4791. (9) [3/1351-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: నేను ప్రవక్త (స)ను 'హస్సాన్‌తో 'ఓ 'హస్సాన్! నువ్వు అల్లాహ్, ఆయన ప్రవక్తల కోసం అవిశ్వాసులను విమర్శిస్తున్నంత వరకు, జిబ్రీల్ (అ) నీకు సహాయం చేస్తూ ఉంటారు,' అని అనటం విన్నాను. ఇంకా ప్రవక్త (స) 'హస్సాన్(ర) అవిశ్వాసులను విమర్శించినందుకు ముస్లిములకు, ఆయనకు స్వస్థత ప్రసాదించటం జరిగింది. అంటే 'హస్సాన్ (ర) అవిశ్వాసులను విమర్శించటం వల్ల ముస్లిములకు మనశ్శాంతి లభించింది'' అని కూడా అనటం విన్నాను. (ముస్లిమ్)

٤٧٩٢ - [ ١٠ ] ( متفق عليه ) (١٣٥١/٣)

وَعَنِ الْبَرَاءِ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَنْقُلُ التُّرَابَ يَوْمَ الْخَنْدَقِ حَتَّى اغْبَرَّ بَطْنُهُ يَقُوْلُ: وَاللهِ لَوْلَا اللهُ مَا اهْتَدَيْنَا وَلَا تَصَدَّقْنَا وَلَا صَلَّيْنَا فَأَنْزِلَنْ سَكِيْنَةً عَلَيْنَا وَثَبِّتِ الْأَقْدَامَ إِنْ لَاقَيْنَا إِنَّ الْأُوْلَى قَدْ بَغَوْا عَلَيْنَا إِذَا أَرَادُوْا فِتْنَةً أَبَيْنَا يَرْفَعُ بِهَا صَوْتَهُ: "أَبَيْنَا أَبَيْنَا".

---

25) వివరణ-4787: ఉమయ్యహ్ బిన్ అబి-'సల్త్ ఒక ప్రఖ్యాత కవి. అతని కవిత్వంలో ఏకత్వం, విశ్వాసం, ప్రళయం మొదలైన విషయాలు ఉండేవి. అందువల్ల ప్రవక్త (స) చాలా శ్రద్ధగా అతని కవిత్వాలు వినేవారు. అయితే అతడు ప్రవక్త (స) కాలాన్ని పొందినప్పటికీ ఇస్లామ్ స్వీకరించలేదు.

4792. (10) [3/1351-ఏకీభవితం]

బరా' (ర) కథనం: కందకయుద్ధంలో ప్రవక్త (స) మట్టి విసురుతూ ఉన్నారు. ప్రవక్త (స) శరీర మంతా మట్టి మయం అయిపోయింది. ప్రవక్త(స) ఇలా పలక సాగారు. "అల్లాహ్ సాక్షి! ఒకవేళ అల్లాహ్ (త) మాకు సన్మార్గం చూప కుండా ఉంటే, మేము సన్మార్గం పొందే వాళ్ళము కాము, దాన ధర్మాలు చేసేవాళ్ళం కాము, నమా'జ్ చదివేవాళ్ళం కాము. 'ఓ అల్లాహ్! మాకు శాంతి, స్థిమితాలను ప్రసాదించు. ఇంకా శత్రువులతో పోరాడినపుడు మాకు స్థిరత్వాన్ని ప్రసాదించు. వాళ్ళు మమ్మల్ని కల్లోలాలకు గురి చేసినా, అవిశ్వాసం వైపునకు పిలిచినా మేము తిరస్కరిస్తాం.' ప్రవక్త (స) తిరస్కార పదం అనేకసార్లు, బిగ్గరగా పలికారు." (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٩٣ - [ ١١ ] ( متفق عليه ) (١٣٥٢/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: جَعَلَ الْمُهَاجِرُوْنَ وَالْأَنْصَارُ يَحْفِرُوْنَ الْخَنْدَقَ وَ يَنْقُلُوْنَ التُّرَابَ وَهُمْ يَقُوْلُوْنَ: نَحْنُ الَّذِيْنَ بَايَعُوْا مُحَمَّدًا عَلَى الْجِهَادِمَا بَقِيْنَا أَبَدًا يَقُوْلُ النَّبِيُّ صلى الله عليه وسلم وَهُوَ يُجِيْبُهُمْ: اَللّٰهُمَّ لَاعَيْشَ إِلَّا عَيْشُ الْآخِرَةِ فَاغْفِرْلِلْأَنْصَارِ وَالْمُهَاجِرَةِ. متفق عليه.

4793. (11) [3/1352-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: కందక యుద్ధంలో ముహాజిరీన్లు అ'న్సార్లు కందకం త్రవ్వుతున్నారు. మట్టి ఎత్తి విసురుతూ ఇలా అనేవారు, "మేము ము'హమ్మద్ (స) చేతిపై ఇస్లామ్ స్వీకరించినవాళ్ళం. మేము బ్రతికున్నంత వరకు జిహాద్ చేస్తూ ఉంటాము." ప్రవక్త (స) కూడా వారికి సమాధా నంగా ఇలా అనేవారు: "ఓ అల్లాహ్! అసలైన విలాసం పరలోక విలాసమే, అ'న్సా ర్లను ముహాజిరీన్లను క్షమించు." ఈ 'హదీసు'లో ప్రవక్త (స) అనుచరులకు ఆపదలలో సహనం వహించమని ఆదేశించటం జరిగింది. (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٩٤ - [ ١٢ ] ( متفق عليه ) (١٣٥٢/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَأَنْ يَّمْتَلِىءَ جَوْفُ رَجُلٍ قَيْحًا يَرِيْهِ خَيْرٌ مِنْ أَنْ يَّمْتَلِئَ شِعْرًا".

4794. (12) [3/1352-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, "ఒక వ్యక్తి కవిత్వాల ద్వారా తన కడుపు నింప టంకంటే చీముద్వారా తన కడుపునింపడమే మేలు."[26] (బు'ఖారీ, ముస్లిమ్)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٤٧٩٥ - [ ١٣ ] ( صحيح ) (١٣٥٢/٣)

عَنْ كَعْبِ بْنِ مَالِكٍ أَنَّهُ قَالَ لِلنَّبِيِّ صلى الله عليه وسلم: إِنَّ اللهَ تَعَالٰى قَدْ أَنْزَلَ فِي الشِّعْرِمَا أَنْزَلَ. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: "إِنَّ الْمُؤْمِنَ يُجَاهِدُ بِسَيْفِهِ وَلِسَانِهِ وَالَّذِيْ نَفْسِيْ بِيَدِهِ لَكَأَنَّمَا تَرْمُوْنَهُمْ بِهِ نَضْحَ النَّبْلِ". رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ.

وَفِيْ "الْإِسْتِيْعَابِ" لِابْنِ عَبْدِ الْبَرِّ أَنَّهُ قَالَ: يَا رَسُوْلَ اللهِ مَاذَا تَرَى فِي الشِّعْرِ؟ فَقَالَ: "إِنَّ الْمُؤْمِنَ يُجَاهِدُ بِسَيْفِهِ وَلِسَانِهِ".

4795. (13) [3/1352-దృఢం]

క'అబ్ బిన్ మాలిక్ (ర) 'ప్రవక్త (స) తో, అల్లాహ్ (త) కవిత్వం గురించి ఏమి అవతరింపజేసాడు?' అని అన్నారు. దానికి ప్రవక్త (స) "విశ్వాసి తన కరవాలంతో జిహాద్ చేస్తాడు, ఇంకా తన నోటితో జిహాద్ చేస్తాడు, ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆ అల్లాహ్ సాక్షి! నీవు అవిశ్వాసులను బాణాలతో కొట్టినట్టు కవిత్వాలతో కొట్టి చంపు తున్నావు." అని అన్నారు.[27] (షర్'హుస్సున్నహ్)

---

26) వివరణ-4794: అంటే అశ్లీల కవిత్వం ద్వారా తన కడుపు నింపటం చాలా చెడ్డ విషయం. ఎందుకంటే ఇటువంటి వ్యక్తి దైవగ్రంథానికి, దైవధ్యానానికి, దైవభక్తికి, ధర్మజ్ఞానానికి దూరంగా ఉంటాడు. అందువల్ల ఇటువంటి వాటికి దూరంగా ఉండాలి.

27) వివరణ-4795: అల్లాహ్ (త) చెడ్డ కవులను గురించి ఖుర్ఆన్‌లో ఇలా పేర్కొన్నాడు:

"**మరియు** మార్గభ్రష్టులే **కవులను** అనుసరిస్తారు. **ఏమీ?** నీకు తెలియదా? నిశ్చయంగా వారు(కవులు) తమ కవిత్వంలో ప్రతి విషయాన్ని ఉద్దేశ రహితంగా (ప్రశంసిస్తూ) ఉంటారని; **మరియు** నిశ్చయంగా, వారు తాము ఆచరించని దానిని చెప్పుకుంటారని;." (**అష్షు' అరా, 26:224-226**)

ఈ ఆయాతుననుగురించి వ్యాఖ్యానిస్తూ ఇబ్నె కసీర్ ఇలా పేర్కొన్నారు: "అవిశ్వాసపు కవులను మార్గ భ్రష్ఠులే అనుస రిస్తారు. అరబ్బుల్లో కవులు ఇతరులను విమర్శించేటప్పుడు నోటికి వచ్చినవిధంగా వాగేవారు. ప్రజల్లో కొందరు వారి పక్షం చేరేవారు. అతడు ఏమి అన్నా దాన్ని సమర్థించేవారు. ప్రవక్త (స) అనుచరుల బృందం తీసుకొని అరబ్ వెళుతున్నారు. అప్పుడు ఒక

ఇస్తీ'ఆబ్‌లో ఇలా ఉంది, "క'అబ్ బిన్ మాలిక్ (ర) ఓ ప్రవక్తా! కవిత్వం గురించి మీ అభిప్రాయం ఏమిటి" అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స) "విశ్వాసి తన కరవా లంతో, తన నోటితో జిహాద్ చేస్తాడు," అని అన్నారు.

٤٧٩٦ - [ ١٤ ] ( لم تتم دراسته ) (١٣٥٢/٣)

وَعَنْ أَبِيْ أُمَامَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "اَلْحَيَاءُ وَالْعِيُّ شُعْبَتَانِ مِنَ الْإِيْمَانِ وَالْبَذَاءُ وَالْبَيَانُ شُعْبَتَانِ مِنَ النِّفَاقِ". رَوَاهُ التِّرْمِذِيُّ.

4796. (14) [3/1352-అపరిశోధితం]

అబూ ఉమామహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "సిగ్గు, అసభ్య, అశ్లీల విషయాల నుండి దూరంగా ఉండం, విశ్వాసగుణాల్లోని రెండుగుణాలు. ఇంకా అసభ్య అశ్లీల విషయాలను పలకడం కాపట్య గుణ ల్లోని రెండు గుణాలు."[28] (తిర్మిజీ')

٤٧٩٧ - [ ١٥ ] ( لم تتم دراسته ) (١٣٥٢/٣)

وَعَنْ أَبِيْ ثَعْلَبَةَ الْخُشَنِيِّ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ أَحَبَّكُمْ إِلَيَّ وَأَقْرَبَكُمْ مِنِّيْ يَوْمَ الْقِيَامَةِ أَحَاسِنُكُمْ أَخْلَاقًا وَإِنَّ أَبْغَضَكُمْ إِلَيَّ وَأَبْعَدَكُمْ مِنِّيْ مَسَاوِيْكُمْ أَخْلَاقًا الثَّرْثَارُوْنَ الْمُتَشَدِّقُوْنَ الْمُتَفَيْقِهُوْنَ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ"شُعَبِ الْإِيْمَانِ" .

4797. (15) [3/1352-అపరిశోధితం]

అబూ స'అలబ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తీర్పు దినం నాడు ఉత్తమగుణాలు గలవారే నాకు అందరికంటే సన్నిహితులు, సాన్నిహిత్యం గలవారుగా ఉంటారు.ఇంకా దుర్గుణాలుగలవారు, అహం కారులూ, వ్యర్థ ప్రేలా పనలు చేసేవారు నాకు అందరికంటే దూరంగా ఉంటారు. (బైహఖీ/షు'అబిల్ ఈమాన్)

٤٧٩٨ - [ ١٦ ] ( لم تتم دراسته ) (١٣٥٣/٣)

وَرَوَى التِّرْمِذِيُّ نَحْوَهُ عَنْ جَابِرٍوَفِيْ رِوَايَتِهِ قَالُوْا: يَا رَسُوْلَ اللهِ قَدْ عَلِمْنَا الثَّرْثَارُوْنَ وَالْمُتَشَدِّقُوْنَ فَمَا الْمُتَفَيْقِهُوْنَ؟ قَالَ: "اَلْمُتَكَبِّرُوْنَ".

4798. (16) [3/1353-అపరిశోధితం]

ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది: "అనుచరులు అది విని, 'ఓ ప్రవక్తా! దుర్జనులు, అహంకారులు అంటే మాకు అర్థం అయిపోయింది. కాని ముతఫైఖిహూన్ అంటే ఎవరు' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) 'అహంకారులు అని అన్నారు.' (తిర్మిజీ')

٤٧٩٩ - [ ١٧ ] ( حسن ) (١٣٥٣/٣)

وَعَنْ سَعْدِ بْنِ أَبِيْ وَقَّاصٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تَقُوْمُ السَّاعَةُ حَتَّى يَخْرُجَ قَوْمٌ يَأْكُلُوْنَ بِأَلْسِنَتِهِمْ كَمَا تَأْكُلُ الْبَقَرَةُ بِأَلْسِنَتِهَا". رَوَاهُ أَحْمَدُ.

4799. (17) [3/1353-ప్రామాణికం]

స'అద్ బిన్ అబీ వఖ్ఖా'స్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: "ఆవు తన నోటితో తిన్నట్టు, తమ నోటితో తినేవారు జన్మించనంత వరకు ప్రళయం సంభ వించదు."[29] (అ'హ్మద్)

---

కవి కవిత్వం పాడుతూ కలిసాడు. ప్రవక్త (స) షై'తాన్‌ను పట్టుకోండి అని ఆదేశిస్తూ, మీలో ఎవరైనా కవిత్వంతో తనకడుపు నింపుకోవటం కంటే చీమునెత్తురుతో నింపు కోవటం మేలు. వీరు అడవుల్లోమైదానాల్లో తచ్చాడుతూ ఉంటారు, వ్యర్థ ప్రలాపనలు చేస్తూ ఉంటారు. ఒక్కో సారి ఇతరులను ప్రశంసిస్తూ, భూమ్యాకాశాలను కలిపి వేస్తారు. ఒక్కోసారి ఇతరులను విమర్శిస్తూ భూమి తలపైకెత్తు కుంటారు. వ్యర్థ హర్షధ్వానాలు చేస్తారు, అసత్యం, అశ్లీలం, చెడు ఎటువంటి సంకోచం సిగ్గు లేకుండా పలుకుతారు. వీరికి నోటి దురుసుతనమే కాని పని, శ్రమ, కృషి చేతకావు. 'ఉమర్ బిన్ 'ఖత్తాబ్ (ర) తన పరిపాలనా కాలంలో నోమాన్ బిన్ అదీ బిన్ ఫ'ద్లను బ'స్రాలోని మైసాన్ గవర్నర్‌గా నియమించారు. అతను ఒక కవి. ఒకసారి కవిత్వంలో ఏమి అంద గత్తెలకు వారి ప్రేమికుడు మైసాన్‌లో ఉన్నాడనే సంగతి తెలియదా. అక్కడ ఎల్లప్పుడూ గాజు గ్లాసులతో మద్యం త్రాగటం జరుగుతుంది. ఊరిలో అమ్మాయిలు ఆడుతూ పాడుతూ గడుపుతున్నారు. నోటితో నిండిన గ్లాసులతో నాకు త్రాపించాలి. కాని చిన్న గ్లాసులు నాకు నచ్చవు. ప్రభువులకు ఈ విషయం తెలియ కూడదు లేకపోతే చాలా కఠినంగా కొడతారు, శిక్షిస్తారు అని అన్నారు.

28) వివరణ-4796: సిగ్గు, లజ్జ విశ్వాస గుణాలు. అందువల్లే విశ్వాసి సిగ్గు, లజ్జల వల్ల, తన పరిధిలో ఉండటం వల్ల మాటల్లో గెలవలేడు. చెడు మాటలకు దూరంగా ఉంటాడు. కాని కపటాచారి చెడు, అశ్లీలం అసభ్యతల కారణంగా సెగ్గు తాడు. ఇంకా తన నోటిని కత్తెరలా ఉపయోగిస్తాడు. చాలా అసభ్యంగా మాట్లాడుతాడు.

29) వివరణ-4799: తమ నోటిని తినటానికే ప్రత్యేకించు కుంటారు.బూటకపుప్రశంసలు, పొగడ్తలుచేస్తారు.అసత్య సాక్ష్యాలు ఇస్తారు. పేరు ప్రఖ్యాతుల కోసం ప్రసంగాలు

٤٨٠٠ - [ ١٨ ] ( لم تتم دراسته ) (١٣٥٣/٣)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عُمَرَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "إِنَّ اللهَ يُبْغِضُ الْبَلِيْغَ مِنَ الرِّجَالِ الَّذِيْ يَتَخَلَّلُ بِلِسَانِهِ كَمَا يَتَخَلَّلُ الْبَاقِرَةُ بِلِسَانِهَا". رَوَاهُ التِّرْمِذِيُّ وَأَبُوْدَاوُدَ. وَقَالَ التِّرْمِذِيُّ: هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ.

4800. (18) [3/1353-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తన నోటి దురుసుతనం ద్వారా సంపాదించే వ్యక్తిని అల్లాహ్ (త) తన శత్రువుగా భావిస్తాడు. అంటే తన నోటి దురుసుతనం ద్వారా ప్రజల మెప్పు పొందుతాడు. ప్రసంగాలు, కవిత్వాల ద్వారా సంపాదిస్తాడు. ఎందుకంటే ఆవు కూడా తన నోరు ఆడిస్తూ తింటుంది." (తిర్మిజీ' / ఏకోల్లేఖనం, అబూ దావూద్)

٤٨٠١ - [ ١٩ ] ( ضعيف ) (١٣٥٣/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَرَرْتُ لَيْلَةَ أُسْرِيَ بِيْ بِقَوْمٍ تُقْرَضُ شِفَاهُهُمْ بِمَقَارِيْضَ النَّارِ فَقُلْتُ: يَا جِبْرِيْلُ مَنْ هٰؤُلَاءِ؟ قَالَ: هٰؤُلَاءِ خُطَبَاءُ أُمَّتِكَ الَّذِيْنَ يَقُوْلُوْنَ مَا لَا يَفْعَلُوْنَ". رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هٰذَا حَدِيْثٌ غَرِيْبٌ .

4801. (19) [3/1353-బలహీనం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మేరాజ్ రాత్రి నేను కొంతమందిని చూసాను. వారి పెదాలను అగ్ని కత్తెరల ద్వారా కోయటం జరుగుతూ ఉంది. నేను జిబ్రీల్ (అ)ను 'వీరెవరు' అని అడిగాను. దానికి అతను(అ) 'మీ అనుచర సమాజానికి చెందిన ఉపన్యాసకులు, బోధకులు. వీరు ప్రజలకు బోధించే వారు, కాని తాము మాత్రం ఆచరించేవారు కారు,' అని అన్నారు. (తిర్మిజీ' / ఏకోల్లేఖనం)

٤٨٠٢ - [ ٢٠ ] ( ضعيف ) (١٣٥٣/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ تَعَلَّمَ صَرْفَ الْكَلَامِ لِيَسْبِيَ بِهِ قُلُوْبَ الرِّجَالِ أَوِ النَّاسِ لَمْ يَقْبَلِ اللهُ مِنْهُ يَوْمَ الْقِيَامَةِ صَرْفًا وَلَا عَدْلًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4802. (20) [3/1353-బలహీనం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ప్రజల హృదయాలను దోచుకోవటానికి, వారి ప్రసంశలు పొందటానికి మాటకారితనం నేర్చుకున్న వ్యక్తి యొక్క విధి ఆరాధనలైనా, అదనపు ఆరాధనలైనా తీర్పుదినం నాడు అల్లాహ్ (త) స్వీకరించడు." (అబూ దావూద్)

٤٨٠٣ - [ ٢١ ] ( لم تتم دراسته ) (١٣٥٤/٣)

وَعَنْ عَمْرِو بْنِ الْعَاصِ أَنَّهُ قَالَ يَوْمًا وَقَامَ رَجُلٌ فَأَكْثَرَ الْقَوْلَ. فَقَالَ عَمْرٌو: لَوْ قَصَدَ فِيْ قَوْلِهِ لَكَانَ خَيْرًا لَهُ. سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "لَقَدْ رَأَيْتُ - أَوْ أُمِرْتُ - أَنْ أَتَجَوَّزَ فِي الْقَوْلِ فَإِنَّ الْجَوَازَ هُوَ خَيْرٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4803. (21) [3/1353-అపరిశోధితం]

'అమ్ర్ బిన్ 'ఆ'స్ (ర) కథనం: ఒకవ్యక్తి చాలా ప్రభావ పూరితమైన ప్రసంగం చేసాడు. 'అమ్ర్, అతనితో ప్రసంగం మధ్యస్థంగా ఉంటే బాగుండు,' అని అన్నారు. ప్రవక్త (స) "ప్రసంగంలో మధ్యేమార్గాన్ని పాటించమని నేను ఆదేశించ బడ్డాను" అని అనటం నేను విన్నాను. ఎందుకంటే ప్రసంగాన్ని సంక్షిప్తంగా చేయడమే మంచిది" అని అన్నారు. (అబూ దావూద్)

٤٨٠٤ - [ ٢٢ ] ( ضعيف ) (١٣٥٤/٣)

وَعَنْ صَخْرِ بْنِ عَبْدِ اللهِ بْنِ بُرَيْدَةَ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "إِنَّ مِنَ الْبَيَانِ سِحْرًا وَإِنَّ مِنَ الْعِلْمِ جَهْلًا وَإِنَّ مِنَ الشِّعْرِ حِكَمًا وَإِنَّ مِنَ الْقَوْلِ عِيَالًا". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4804. (22) [3/1354-బలహీనం]

'స'ఖర్ బిన్ 'అబ్దుల్లాహ్ బిన్ బురైదహ్ తన తండ్రి తాతల ద్వారా కథనం: ప్రవక్త (స) ఇలాఅంటూ ఉండగా నేను విన్నాను, "కొన్ని ప్రసంగాలు చేతబడిలా ప్రభావ పూరితంగా ఉంటాయి. కొన్ని విద్యలు అజ్ఞానానికి కారణ భూత మౌతాయి. కొన్ని కవిత్వాల్లో వివేకం ఉంటుంది. కొన్ని మాటలు ప్రాణం పైకి తెస్తాయి."[30] (అబూ దావూద్)

---

చేస్తారు. తప్పుడు వివరణలు ఇచ్చి ప్రజలను సంతోష పెడతారు. ఇప్పుడు అలాగే జరుగుతుంది.

30) వివరణ-4804: అంటే విద్య నేర్చుకొని ఆచరించని వారు మూర్ఖులు. షీరాజీ (ర) అభిప్రాయం: "విద్య ఎంత నేర్చుకున్నా, దానికనుగుణంగా ఆచరించకపోతే నువ్వు అజ్ఞానివి, మూర్ఖుడివి." ఇటువంటి వారి గురించి అల్లాహ్ (త) ఇలా పేర్కొన్నాడు: తౌరాత్ ప్రకారం ఆచరించమని ఆదేశించ బడిన వారు దాన్ని

## మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

٤٨٠٥ - [ ٢٣ ] ( صحيح ) (١٣٥٤/٣)

عَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَضَعُ لِحَسَّانَ مِنْبَرًا فِي الْمَسْجِدِ يَقُوْمُ عَلَيْهِ قَائِمًا يُفَاخِرُ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم أَوْيُنَافِحُ. وَيَقُوْلُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ اللهَ يُؤَيِّدُ حَسَّانَ بِرُوْحِ الْقُدُسِ مَا نَافَحَ أَوْ فَاخَرَ عَنْ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم". رَوَاهُ الْبُخَارِيُّ.

4805. (23) [3/1354-దృఢం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) 'హస్సాన్ (ర) కోసం మస్జిద్‌లో మెంబరు పెట్టించేవారు. దానిపై అతను నిలబడి ప్రవక్త (స) తరఫున అవిశ్వాసుల కవిత్వాలకు సమాధానం ఇచ్చేవారు. ఇంకా తన కవిత్వాల ద్వారా గర్వాన్ని ప్రదర్శించేవారు. ప్రవక్త (స), 'హస్సాన్ (ర) - ప్రవక్త (స) సమర్థనలో - అవిశ్వాసులపై గర్వం ప్రదర్శిస్తున్నంతవరకు జిబ్రీల్ (అ) అతనికి సహాయం చేస్తూఉంటారు,' అని అన్నారు. (బు'ఖారీ)

٤٨٠٦ - [ ٢٤ ] ( متفق عليه ) (١٣٥٥/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ لِلنَّبِيِّ حَادٍ يُقَالُ لَهُ: أَنْجِشَةُ وَكَانَ حَسَنَ الصَّوْتِ. فَقَالَ لَهُ النَّبِيُّ صلى الله عليه وسلم: "رُوَيْدَكَ يَا أَنْجِشَةُ لَا تَكْسِرِ الْقَوَارِيْرَ". قَالَ قَتَادَةُ: يَعْنِيْ ضَعْفَةَ النِّسَاءِ.

4806. (24) [3/1355-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) వద్ద ఒక ఒంటెలను తోలే వాడు ఉండేవాడు. అతని పేరు అన్జషహ్. అతని గొంతు చాలా మనోహరంగా ఉండేది. ప్రవక్త (స) అతనితో, 'ఓ అన్జషహ్ ఒంటెలను మెల్లగా తోలు, అద్దాలను విరవకు అంటే స్త్రీలను' అని అన్నారు.[31] (బు'ఖారీ, ముస్లిం)

٤٨٠٧ - [ ٢٥ ] ( حسن ) (١٣٥٥/٣)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: ذُكِرَ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم الشِّعْرُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "هُوَ كَلَامٌ فَحَسَنُهُ حَسَنٌ وَقَبِيْحُهُ قَبِيْحٌ". رَوَاهُ الدَّارَقُطْنِيُّ.

4807. (25) [3/1355-ప్రామాణికం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ముందు కవిత్వం గురించి మాట్లాడటం జరిగింది. అప్పుడు ప్రవక్త (స), 'అది మంచి విద్యే. మంచి కవిత్వం మంచిదే, చెడ్డ కవిత్వం చెడ్డదే. అంటే దాని అంశం మంచిది లేదా చెడ్డదవుతుంది,' అని అన్నారు. (దారు ఖుతునీ)

٤٨٠٨ - [ ٢٦ ] ( لم تتم دراسته ) (١٣٥٥/٣)

وَرَوَى الشَّافِعِيُّ عَنْ عُرْوَةَ مُرْسَلًا

4808. (26) [3/1355-అపరిశోధితం]

ఇమామ్ షాఫ'యీ దీన్ని ఉర్‌వహ్ ద్వారా తాబయీ ప్రోక్తంగా ఉల్లేఖించారు.

٤٨٠٩ - [ ٢٧ ] ( صحيح ) (١٣٥٥/٣)

وعَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ: بَيْنَا نَحْنُ نَسِيْرُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِالْعَرْجِ. إِذْ عَرَضَ شَاعِرٌ يُنْشِدُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "خُذُوْا الشَّيْطَانَ أَوْ أَمْسِكُوْا الشَّيْطَانَ. لَأَنْ يَمْتَلِئَ جَوْفُ رَجُلٍ قَيْحًا خَيْرٌ لَهُ مِنْ أَنْ يَمْتَلِئَ شِعْرًا". رَوَاهُ مُسْلِمٌ.

4809. (27) [3/1355-దృఢం]

అబూ స'యీద్ 'ఖుద్రీ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెంట అరబ్ ప్రాంతానికి వెళుతున్నాము. ఒక కవి కవిత్వం చదువుతూ ప్రవక్త (స) ప్రక్కనుండి వెళ్ళాడు. ప్రవక్త (స) అతని అశ్లీల కవిత్వం విని, 'ఆ షై'తాన్‌ను పట్టుకోండి,' అని అన్నారు. 'ఎందుకంటే మనిషి తన కడుపును కవిత్వంతో నింపటం కంటే చీము నెత్తురుతో నింపటం మంచిది,' అని అన్నారు. (ముస్లిమ్)

٤٨١٠ - [ ٢٨ ] ( ضعيف ) (١٣٥٥/٣)

وعَنْ جَابِرٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْغِنَاءُ يُنْبِتُ النِّفَاقَ فِي الْقَلْبِ كَمَا يُنْبِتُ الْمَاءُ الزَّرْعَ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ " شُعَبِ الْإِيْمَانِ."

---

ఆచరించలేదు. వారి ఉదాహరణ ఆ గాడిదలా ఉంది. దేని వీపుపై అనేక పుస్తకాలు ఉన్నాయో.

31) వివరణ-4806: అంటే ఒంటెలు తోలటం. అరబ్‌లో ఒంటెలు నడుస్తూ, అలసిపోతే వాటిలో చురుకుతనం తేవటానికి మంచి స్వరంతో కవిత్వం చదివి వినిపించేవారు. కవిత్వం విని ఒంటెలు చురుగ్గా నడిచేవి. అన్‌జష ఒంటెల్లో చురుకుతనం తేవటానికి మంచి స్వరంతో కవిత్వం చదువు తున్నారు. స్త్రీలు కూడా ఒంటెలపై ఉన్నారు. అంటే స్త్రీలు గాజు వంటివారు. ఒంటెలు వేగంగా నడవటం వల్ల స్త్రీలు పడిపోయే భయంవేసింది. అప్పుడు ప్రవక్త (స), 'ఓ అన్‌జషహ్! కవిత్వం ఆపు, ఒంటెలు మెల్లగా నడవనీ, స్త్రీలు క్రిందపడి గాయాలపాలు కాకుండా,' అని అన్నారు.

4810. (28) [3/1355-బలహీనం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: పాటలు హృదయంలో కాపట్యాన్ని జనింపజేస్తాయి. నీరు పొలాన్ని పండించినట్లు. (బైహఖీ/షు'అబిల్ ఈమాన్)

٤٨١١ - [ ٢٩ ] ( حسن ) (١٣٥٥/٣)

وعَنْ نَافِعٍ رَحِمَهُ اللهُ قَالَ: كُنْتُ مَعَ ابْنِ عُمَرَفِيْ طَرِيْقٍ فَسَمِعَ مِزْمَارًا فَوَضَعَ أَصْبَعَيْهِ فِيْ أُذُنَيْهِ وَنَاءَ عَنِ الطَّرِيْقِ إِلى الْجَانِبِ الْآخَرِ. ثُمَّ قَالَ لِيْ بَعْدَ أَنْ بَعُدَ: "يَا نَافِعُ هَلْ تَسْمَعُ شَيْئًا" ؟ قُلْتُ: لَا. فَرَفَعَ أَصْبَعَيْهِ عَنْ أُذُنَيْهِ قَالَ: كُنْتُ مَعَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَسَمِعَ صَوْتَ يَرَاعٍ فَصَنَعَ مِثْلَ مَا صَنَعْتُ. قَالَ نَافِعُ: فَكُنْتُ إِذْ ذَاكَ صَغِيْرًا. رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

4811. (29) [3/1355-ప్రామాణికం]

నాఫె'అ (ర) కథనం: నేను 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) వెంట నడుస్తున్నాను. దారిలో 'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) పిల్లనగ్రోవి శబ్దం విన్నారు. వెంటనే తన చెవులను వేళ్ళతో మూసుకున్నారు. అక్కడి నుండి కొంత జరిగి నడవసాగారు. చాలాదూరం వెళ్ళిన తర్వాత, 'ఏదైనా శబ్దంవస్తుందా?' అని అడిగారు. నేను, 'లేదు' అని అన్నాను. అప్పుడు అతను చెవుల నుండి తన వేళ్ళను తీసి, 'నేను ప్రవక్త (స) వెంట వెళ్ళాను. దారిలో పిల్లనగ్రోవి శబ్దం విని ప్రవక్త (స) కూడా నేను ఎలా చేసానో అలాగే చేసారు,' అని అన్నారు. 'అప్పుడు నేను చిన్న వాడ్ని' అని నాఫె' అన్నారు. (అ'హ్మద్, అబూ దావూద్)

=====

## ١٠ - بَابُ حِفْظِ اللِّسَانِ وَالْغِيْبَةِ وَالشَّتْمِ

## 10. నోటిని అదుపులో ఉంచుకోవటం, పరోక్షనింద, దూషణలు

నాలుక మన జీవితంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. దీని ద్వారా మనం మాట్లాడుతాం. రుచులు చూస్తాం. దీని ద్వారానే మన మనోభావాల్ని వ్యక్తం చేస్తాం. మనలా మాట్లాడ లేని వారిని మూగ వారు అంటాం. ఇదొక పెద్ద దైవ ప్రసాదం. బుద్ధీ, మనసుల భావాల్ని ఇతరుల వరకు అనువదిస్తుంది. ఖుర్ఆన్‌లో అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు:

"ఏమీ మేము అతనికి రెండు కళ్ళు ఇవ్వలేదా? **మరియు** నాలుకను మరియు రెండు పెదవులను?" **(అల్ బలద్, 90:8-9)**

దైవానుగ్రహాల్లో నాలుక కూడా ఒక గొప్ప అనుగ్రహం, మన మనసులోని భావాల్ని ఇతరుల ముందు వ్యక్తం చేస్తాం, దైవగ్రంథం పఠిస్తాం, దైవధ్యానం చేస్తాం, ఇతరులకు బోధిస్తాం. జంతువులకు, మానవులకు ఈ నాలుకవల్లే ఉంది. ఒకవేళ నాలుకను పరిరక్షిస్తే దానివల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఒకవేళ దాన్ని పరరక్షించకపోతే దానివల్ల అనేక ఉపద్రవాలు, కల్లోలాలు, కలహాలు తలెత్తుతాయి. ఖుర్ఆన్, 'హదీసు'ల్లో నోటి పరిరక్షణ గురించి అనేక విధాలుగా గుర్తుచేయడం, గుచ్చిచెప్పటం జరిగింది. క్రింది 'హదీసు'లను చదవండి.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٨١٢ - [ ١ ] ( صحيح ) (١٣٥٦/٣)

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَنْ يَضْمَنْ لِيْ مَا بَيْنَ لَحْيَيْهِ وَمَا بَيْنَ رِجْلَيْهِ أَضْمَنْ لَهُ الْجَنَّةَ". رَوَاهُ الْبُخَارِيُّ.

4812. (1) [3/1356-దృఢం]

సహల్ బిన్ స'అద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "రెండు పెదాల మధ్య ఉన్నదానికి, రెండు కాళ్ళ మధ్య ఉన్న దాని పరిరక్షణ గ్యారంటీ ఇచ్చిన వారికి నేను స్వర్గం గ్యారంటీ ఇస్తాను." (బు'ఖారీ)

٤٨١٣ - [ ٢ ] ( صحيح ) (١٣٥٦/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الْعَبْدَ لَيَتَكَلَّمُ بِالْكَلِمَةِ مِنْ رِضْوَانِ اللهِ لَا يُلْقِي لَهَا بَالًا يَرْفَعُ اللهُ بِهَا دَرَجَاتٍ. وَإِنَّ الْعَبْدَ لِيتكلمُ بِالْكَلِمَةِ مِّنْ سَخَطِ اللهِ لَا يُلْقِيْ لَهَا بَالًا يَهْوِيْ بِهَا فِيْ جَهَنَّمَ". رَوَاهُ الْبُخَارِيُّ.

وَفِيْ رِوَايَةٍ لَهُمَا: "يَهْوِيْ بِهَا فِي النَّارِ أَبْعَدَ مَا بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ".

4813. (2) [3/1356-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "దాసుడు ఒక్కోసారి అన్నమాటలకు అల్లాహ్(త) చాలా సంతోషిస్తాడు. దానివల్ల అల్లాహ్ (త) అతని తరగతులు ఉన్నతం చేస్తాడు. కాని ఒక్కోసారి దాసుడు ఆలోచించ కుండా అన్న మాటకు దైవం చాలా ఆగ్రహం వ్యక్తం చేస్తాడు. దానివల్ల అతన్ని నరకంలో పడవేస్తాడు.[32] (బు'ఖారీ)

---

32) వివరణ-4813: ఈ 'హదీసు' ద్వారా ఆలోచించి మాట్లాడాలని, ఆలోచించకుండా మాట్లాడరాదని